సూర్య 18 వ వసంతంలోకి
అన్నమయ్య
శనివారం 29 మార్చి 2025 : పేజీలు 8

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఎస్సై నవీన్ బాబు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలో స్థానిక హెచ్ ఎం ఎం హై స్కూల్ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి పరీక్ష కేంద్రాన్ని రైల్వేకోడూరు ఎస్సై నవీన్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోడూరు పట్టణంలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్నారని, ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ ఆఫీసర్స్ ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా పరీక్షా కేంద్రాల వద్ద ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఓబుళవారిపల్లిలో రెవెన్యూ మాయ..



- పేదల హక్కులు మాయం
- పెద్దల పేర్లు ప్రత్యక్షం,,,
- తమకు న్యాయం చెయ్యాలంటున్న దళితులు,,,
- అడ్డొస్తే ఇబ్బందుకు తప్పవు అంటూ బెదిరింపులు,,,
- రెవెన్యూ అధికారులే మోసం చేశారంటున్న దళితులు,,,
- పెద్దఒరంపాడు రెవెన్యూ గ్రామంలో రికార్డులు తారుమారు,,,
- 2198 సర్వే నంబర్లో విస్తీర్ణం కంటే అధిక ఆన్లైన్లు
- అంతా బయటి మండలాల పెద్దలే,,,
- విచారించి చర్యలు తీసుకుంటామంటున్న తహసీల్దార్,,,

**దళితులకు అది చేస్తాం, ఇది చేస్తాం, భూ పంపిణీ లో దళితులకు ముందుగా భూ హక్కు కల్పిస్తాం అని ప్రగల్భాలు పలికే నాయకులు ,అధికారులు క్రింది స్థాయి కి వచ్చేసరికి దళితుల భూములు దోచుకుంటూ తమ అధికారాన్ని, డబ్బునీ అడ్డం పెట్టుకొని దోచుకోవడం షరా మామూలే అయ్యింది.ఇందుకు ప్రత్యేక ఉదాహరణే ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు రెవెన్యూ గ్రామం లోని 2198 సర్వే నెంబర్ లో జరిగిన రెవెన్యూ మాయ,**



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం పేరు చెప్తే మంగంపేట బైరైటీస్‌కు ఎంత పేరు ఉందో ప్రభుత్వ భూములను మాయ చేసి మంత్రమేసి అధికారులను లొంగదీసి దోచుకోవడం కూడా అంతే ఫేమస్. ఇక్కడ జరిగే రెవెన్యూ మాయలు చూస్తే ఐఏఎస్ అధికారులు కూడా అవా అవాక్కు కావాల్సిందే. పురాణకాలంలో దళితులకు పట్టాలిస్తారు. వాళ్లకు ఆ భూమిని చదును చేసుకుని, వ్యవసాయం చేసే అంత ఆర్థిక శక్తి లేక కొంచెం ఏ మారితే చాలు రికార్డుల్లోనే వారి పేరు మిగతా 2లో



## అవాస్తవాలు రాసినవారిపై చట్టపరమైన చర్యలు

**- రైల్వే కోడూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మార్చి 28 వ తేదీన కొన్ని పత్రికల వారు నాపై అసంబద్ధమైన అవాస్తవాలు ప్రచురించారనీ. అవాస్తవాలు రాసిన పాత్రికేయులపై, పత్రికలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రైల్వే కోడూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్ తెలియజేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పని చేస్తూ పర్యావరణానికి నా వంతు సేవలను అందిస్తున్నాననీ. కొంతమంది పాత్రికేయులు నాపరువు ప్రతిష్టలకు భంగం కలిగే విధంగా వార్తలు ప్రచురించారని ఇది చాలా బాధాకర మని, అలా వార్తలు ప్రచురించిన పాత్రికేయులు మరియు ప్రచురణకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రెండు రోజుల్లో మా అడ్వకేట్ ద్వారా సంబంధిత విలేకరులకు ప్రచురణకర్తలకు నోటీసులు పంపించి, వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పరువు నష్టం దావా కూడా వేస్తానని ఆయన తెలియజేశారు. ఎంతో నిబద్ధతతో ఉద్యోగం చేస్తూ, పర్యావరణాన్ని



పరిరక్షిస్తూ, స్మగ్లర్ల పై ఉక్కుపాదం మోపుతూ గౌరవంగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న నాపై తప్పుడు రాతలు రాయడమే కాకుండా, నిరాధా రమైన ఆరోపణలు చేస్తూ అటు అధికా రుల దృష్టిలోనూ ఇటు ప్రజల దృష్టి లోనూ నా గౌరవానికి భంగం కలిగించారనీ, చేతిలో పెన్ను ఉంది కదా అని బాధ్యత రాహిత్యంతో వార్తలు రాస్తే అవి ఇతరులకు నష్టం కలిగిస్తాయి అన్న సామాజిక స్పృహ కూడా లేకుండా తమ చేతికి నచ్చిన విధంగా వార్తలురాసి అవాస్తవాలను ప్రచారం చేయడం సమాజానికి మంచిది కాదని ఆయన తెలియజేశారు. నేను రేంజ్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటినుండి అటు అధికారులకు ఇటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహిస్తూ వస్తున్నాననీ, అలాంటి నాపై తెరచాటు నుండి ఎవరో ప్రేరేపిస్తే వారి తరఫున నాపై పత్రికల్లో దుష్ప్రచారం చేశారనీ. దీనికి కచ్చితంగా న్యాయ విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందనీ ఆయన తెలియజేశారు.

## జంగంపల్లి అభివృద్ధికి కృషి చేస్తా...

**-చమర్తిని ఘనంగా సన్మానించిన జంగంపల్లి తెలుగు తమ్ముళ్లు**

**సుండుపల్లి,మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలంలోని జంగంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అండగా ఉంటానని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం సుండుపల్లి మండలం చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ జంగంపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరైన రాజంపేట అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి కి బ్యాండ్ వాయిద్యాల మధ్య టపాసులు పేలుస్తూ జంగంపల్లి తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి దుశ్యాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. తర్వాత గ్రామ టిడిపి నాయకులు మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు. ఇండ్లు. తాగునీరు లాంటి మౌలిక వసతులు కల్పించాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు మిగతా 2లో






## నేటిదిన పత్రిక సూర్య వార్తకు కదిలిన పంచాయతీ

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీలో గల అరవపల్లి సహకార బ్యాంకు నుండి గాంధీనగర్‌కు వెళ్లే రహదారి పూర్తిగా నేలమట్టం అయిందని నేటి దినపత్రిక సూర్యలో ప్రచురించిన రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతి..! అన్న కథనానికి మేజర్ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ మరియు కార్యదర్శి సురేష్ కలిసి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి కాలువను గురువారం సాయంకాలం పునర్ నిర్ణయం జరిగింది, అనంతరం రోడ్డు మార్గాన్ని కూడా పూర్తి చేస్తామని సర్పంచ్ స్థానిక ప్రజలకు తెలపడంతో వాళ్లు ఆయన ఒక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమస్యలను అధికారులకు నాయకులకు తెలియజేయడం లో సూర్య దినపత్రిక ముందంజలో ఉండడం చాలా గొప్ప విషయమని సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. ఇప్పటికే చాలావరకు దెబ్బతిన్నటు వంటి రోడ్లను మరమ్మతులు చేస్తామని, కొన్ని రోడ్లు కొత్తవి వేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో పంచాయతీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని వాటి ద్వారానే ప్రస్తుత అభివృద్ధి పనులన్నీ ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నామని ఈ సందర్భంగా సూర్య పత్రికకు తెలిపారు. పంచాయతీ లో ఉన్న సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు పోతున్నామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కాలువను పూర్తి చేసి నందుకు స్థానిక ప్రజలు సర్పంచకు, కార్యదర్శికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## రైలు కింద పడి యువకుడు మృతి



**రాజంపేట క్రైం ,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం బాలు స్టూడియో యజమాని ఓలేటి రామాంజనేయులు(29)రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు పుల్లంపేట మండలం బావికాడపల్లి చెందిన వ్యక్తిగా కాగా, ఏడాది క్రితం వివాహం అయింది.భార్య అనారోగ్యంతో పుట్టింటికి వెళ్లడం,వ్యసనాలతో అప్పులు అధికం కావడంతో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టుగా తెలియ వచ్చింది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## నాటుసారా స్వాధీనం ఒకరి అరెస్టు

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం వై.కోట క్రాస్ రోడ్డు వద్ద ఓబులవారిపల్లికి వెళ్తున్న తోట వెంకటసుబ్బయ్య దగ్గర ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై వరుణ్ కుమార్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా నాటుసారా తయారు చేసినా, అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉద్యానవన తోటల పెంపకంపై ఆకస్మిక తనిఖీ
### -పిడి ఆదిశేషారెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్:** ఉద్యానవన, తోటల పెంపకం గోకులం రేకుల షెడ్డు, ఉపాధి హామీ పనులను ఉపాధి హామీ పిడి ఆదిశేషారెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు మండలంలోని శాఖరాజు పల్లి, ఉప్పరపల్లి, చాముండేశ్వరి పేట గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి, ఉద్యానవన తోటల పెంపకం, మిరప అంతరపంట ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పంటలను పరిశీలించి రైతులను అడిగి వివరాలు సేకరించారు శాఖరాజు పల్లి గ్రామంలో గోకుల మేకల షెడ్డు నిర్మాణం పరిశీలించారు ఉప్పరపల్లె గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలు చేపడుతున్న పంట కుంట పనులను పరిశీలించారు వేసవిని దృష్టిలో పెట్టుకొని కూలీలు ఉదయం 6:00 నుండి మధ్యాహ్నం 11 గంటలకు వరకు మాత్రమే పనులు చేయాలని కూలీల డబ్బులు పెంచేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో నరసింహులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





## జంగంపల్లి అభివృద్ధికి కృషి చేస్తా...





(మొదటి పేజీ తరువాయి) చమర్తి జగన్ మోహన్ రాజును కోరగా సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వీరబల్లి మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు. సుండుపల్లి టిడిపి నాయకులు శివరాం నాయుడు. బిజెపి నాయకులు మహేశ్వర రాజు. ప్రసాద్ రాజు. చలపతి నాయుడు. నాగార్జున నాయుడు. అమరేంద్ర నాయుడు. రాజా. నాగప్ప నాయుడు. వీరామృత నాయుడు. పలువురు సుండుపల్లి టిడిపి నాయకులు జనసేన నాయకులు. కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఓబులవారిపల్లిలో రెవెన్యూ మాయ,,,

(మొదటి పేజీ తరువాయి)లేకుండా చేస్తారు. అధికారుల ఆశను ఆసరాగా చేసుకుని దళితుల భూముల్లో తమ పేర్లు నమోదు చేసుకుని ఎంచక్కా వారినే బెదిరిస్తూ విలువైన భూములను కాజేసేందుకు ఎలా శిక్షణ తీసుకోవాలో ఓబులవారిపల్లి మండలంలో జరుగుతున్న తంతు చూస్తే అర్థమవుతుంది. అసలు దళితులకు ఇచ్చిన పట్టాలకు సంబంధించిన రికార్డులకు బదులు సంబంధం లేని వ్యక్తుల పేర్లు రికార్డులో నమోదు కావడం ఆన్లైన్లో ఎక్కడం చూస్తుంటే దెబ్బలకు కొదవ రెవెన్యూ అధికారులు తలుచుకుంటే రికార్డుల్లో తమ పేర్లకు కొదవ అనే విధంగా ఓబుల్ వారి పల్లి మండలం పెద్దవరం పాడు రెవెన్యూ విలేజ్ లోని ప్రభుత్వ భూములను పెద్దల కు అధికారులు ధారధత్తం చేసేసారు.

### సర్వే నంబర్ 2198 కథ ఏంటో?

చిన్నంపల్లి గ్రామానికి చెందిన దళితులు తమకు ప్రభుత్వం పట్టాలిచ్చారని,తాము అనేకమార్లు చదును కూడా చేసుకున్నామని, అయితే ప్రస్తుతం తమ పేర్లనే లేకుండా చేసి, తమ రికార్డులను మాయం చేసి, తమకు పట్టాలిచ్చిన సర్వే నెంబర్లు మరొకరి పేర్లు దర్శనం ఇస్తున్నాయని, అసలు వారు తమ గ్రామస్తులే కాదని, తమ మండలానికి చెందిన వారే కాదని మరి ఆన్లైన్లో వారికి ఎవరు పట్టాలిచ్చారని ఆన్లైన్ చేశారో తమకు తెలియదని చెప్తున్నారు. మరోపక్క అదే సర్వే నెంబర్లు దాదాపు 6 మంది ఒక్కొక్కరు నాలుగు ఎకరాల పై చిలుకు భూమిని ఆన్లైన్ చేస్తూనే ఉన్నారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు దళితుల వద్ద ఉన్నాయి. ఆన్లైన్లో మాత్రం మరొకరు ఉన్నారు. ప్రస్తుతం ఆన్లైన్ లో ఉన్నవారు భూమిపైకి వచ్చి సాగు చేసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మరి దళితులకు పట్టాలి ఇచ్చిన భూముల్లో దళితుల పేర్లు రికార్డుల్లో తొలగించి, పెద్దల పేర్లు ఎలా దర్శనమిచ్చాయో అర్థం కావాలంటే ఓబులవారిపల్లి లో గతంలో జరిగిన రెవిన్యూ మాయలు ఇలాగే ఉంటాయని, ఇందులో ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని, ఎక్కడ స్థలం కనిపిస్తే అక్కడ పట్టాలి ఇచ్చిన ఇవ్వకపోయినా ఇష్టారాజ్యంగా రికార్డులను ట్యాంపరింగ్ చేసి అనేకమంది విలువైన భూములను కొల్ల గోట్టారని మాటలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి చూడాలి దళితుల భూముల్లో పెద్దలు ఎలా వాలిపోయారో విచారణలోనే అధికారులు తేల్చాలి.


డి. నమూనా

### మాకు ఈ భూమే దిక్కు లేదంటే ఆత్మహత్య శరణ్యం,,,

ప్రభుత్వం తమకు ఇచ్చిన భూములలో వేరొకరు సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారని, తమకు భూమి దక్కకపోతే ఆత్మహత్య శరణ్యమని, ఇప్పటికే తమ భూమి కోసం తాము పోరాడుతుంటే తమపై బెదిరింపులకు దిగుతున్నారని, ఒకవేళ తమను బెదిరించి భూమిలోకి దిగితే మాత్రం ఆత్మహత్యకు కూడా వెనకాడమని, భూమి లేక బతుకుతెరువు లేక తాము ఎందుకు జీవించాలని దళితుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఏమి జరిగిందో తమకు తెలియదని, అధికారులు చెప్పినట్టు తాము నడుచుకున్నందుకు తమ భూములను తమకు కాకుండా చేసి పెద్దలకు ఆన్లైన్లో చేశారని, అసలు మా మండలం మా గ్రామానికి సంబంధమే లేని వ్యక్తులకు ఇక్కడ ఎలా భూములు వచ్చాయని, ఎలా వారి కుటుంబ సభ్యులందరికీ ఆన్లైన్లు చేశారని వారు ప్రశ్నించారు. ఒకవేళ ఇదే జరిగితే పాము తాము తమ భూములు కాపాడుకునేందుకు అధికారులపై నాయకులపై పోరాటం చేయక తప్పదని వారు తెలియజేశారు.




డి. నమూనా



### 2198 సర్వే నెంబర్లు ఉన్నదెంత,,, ఆన్లైన్లో దర్శనమిస్తున్నది ఎంత?

పెద్దఓరంపాడు రెవిన్యూ గ్రామంలోని 2198 సర్వే నెంబర్ పూర్తి విస్తీర్ణం 17 ఎకరాల 30 సెంట్లు. అయితే ఆన్లైన్లో మాత్రం ఆరుగురి పేర్లతో దాదాపు 27 ఎకరాలు దర్శనమిస్తుంది. ఇందులో సబ్ డివిజన్ విషయంలో మూడు, నాలుగు సబ్ డివిజన్ నందు డాష్, బార్ నంబర్లతో మాయ చేశారంటే ఓబులవారిపల్లి లో జరిగిన అవినీతి ఏంటో ఇట్టే అర్థమవుతుంది. మరి 17 ఎకరాలు ఉండవలసిన పూర్తి విస్తీర్ణం ఆన్లైన్లో 27 ఎకరాలు ఎలా అయిందో అధికారులే తెలపాలి. మరి ఇంత అవకతవకలు జరిగిన సర్వే నెంబర్లు దళితులు పోరాడుతుంటే కొంతమంది నాయకులు మాత్రం అడ్డగోలు ఆన్లైన్ లతో భూమిని స్వాహా చేసేందుకు సిద్ధమవుతున్న వారికి మద్దతు పలుకుతూ, రెవిన్యూ, పోలీస్ వారిని దళితుల పైకి ఉసిగొలుపుతున్నారని, అధికారుల ద్వారా దళితులను బెదిరించి భూమిని స్వాధీనం చేసుకొని సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి ఇంత మాయ చేసి, దళితులను దగా చేసి దళితుల భూములను స్వాహా చేసి, రికార్డులను తారుమారు చేసిన వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపిస్తే అన్ని నిజాలు బయటపడే అవకాశం ఉంది. మరి చూడాలి దళితుల కోసం అది చేశాం ఇది చేసాం అంటున్న ప్రభుత్వాలు వారి భూమిని వారికి అందిస్తారో లేదో,,,

### విచారించి న్యాయం చేస్తాం,,,

పెద్దఓరంపాడు రెవెన్యూ గ్రామంలోని 2198 సర్వే నెంబర్ లో కొన్ని ఆరోపణలు ఉన్నాయని, అందులో ఉన్న విస్తీర్ణానికంటే ఆన్లైన్లో అధిక విస్తీర్ణం ఉందని, దళితులు కూడా తమకు భూమిని ఇచ్చారని తెలియజేస్తున్నారని, రికార్డుల్లో కూడా స్పష్టమైన ఆధారాలు లేవని, కావున వీటి అన్నిటిపై విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదించి నిబంధనల మేర వ్యవహరిస్తామని ఓబులవారిపల్లి తహసిల్దార్ శ్రీధర్ రావు తెలియజేశారు.



# పంచాయతీ కార్మికులకు రంజాన్ తోఫా పంపిణీ




**కలికిరి మేజర్ న్యూస్**:కలికిరి పట్టణానికి చెందిన షేక్ హనీజా బీ గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మి కులకు రంజాన్ పండుగను పురస్కరిం చుకొని శుక్రవారం బియ్యం, బట్టలు, ఆర్థిక సహాయం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసంలో మహమ్మద్ ప్రవక్త ఆదే శానుసారం తన సంపాదన లో కొంత భాగం జకాత్ రూపంలో పేదలకు అం దించడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ పండుగ ను పారిశుద్ధ్య కార్మికులు ఆనందంగా జరుపుకోవాలని అల్లాహ్ ను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# పీలేరు ఏఎంసి మార్కెట్ యార్డ్ చైర్మెన్‌గా పురం రామ్మూర్తి నియామకం

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు ఏఎంసి రైతు మార్కెట్ యార్డు చైర్మన్‌గా పురం రామ్మూర్తి ఎన్నికయ్యారు. శు క్రవారం తెలుగుదేశం పార్టీ 47 మందితో తొలి జాబితా విడుదల చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పురం రామ్మూర్తి, కలికిరి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మాలతి, వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా చంద్రమౌళిని నియమిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రకటించింది.నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ లుగా ఎన్నికైన రామ్మూర్తి, మాలతి, చంద్రమౌళి మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీకోసం కష్ట కాలంలో నాయకుడి వెంట ఉండి ప్రతి ఎన్నికకు ముందుండి నడిపించి పార్టీ కోసం అహర్నిశలు కార్యక్ర మాల్లో పాల్గొని పార్టీని కాపాడుకుంటూ గుర్తింపు తీసుకొచ్చిన ఆధారంగా, పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో కష్టానికి ఫలితంగా గుర్తించి, మా మీద నమ్మకంతో బాధ్యతగా రైతు మార్కెట్ యార్డ్ పదవులు ఇచ్చి ఈ అవకాశం కల్పించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రైతుమార్కెట్‌యార్డ్‌కు సంబంధించి అభివృద్ధికి తోడ్పడుతూ అవినీతికి అవకాశం లేకుండా న్యాయమైన పాలన అందిం చేందుకు కృషి చేస్తామని వారన్నారు.



# ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లు ఎంతో ఉపయుక్తం

– మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణంలోని ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్,అర్బన్ హెల్త్ సెంటర్స్,(పట్టణ ఆరోగ్య కేంద్రాలు)లను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు,సమాజ సేవకుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు కోరారు.మదనపల్లె మున్సిపల్ పరిధిలో ఐదు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి అధునాతన యంత్ర పరికరాలు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి ఆరోగ్య కేంద్రంలో 64 రకాల రక్త పరీక్షలు నిర్వహించే వెసులుబాటు ఉంది.అన్నిరకాల సదుపాయాలు కల్పించడం తోపాటు అనుభవజ్ఞులైన డాక్టర్లను,సిబ్బందిని నియమించారు.అయితే ప్రజలకు అర్బన్ హెల్త్ సెంటర్స్,(పట్టణ ఆరోగ్య కేంద్రాలు)పైన సరైన అవగాహన లేకపోవడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళు న్నారు.అవగాహన లేక ప్రజలు కూడా స్థానికంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్స్‌కు వెళ్లడం లేదు.ఒక్కో అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో దాదాపు 10 వేల మందికిపైగా ఉంటారు.కానీ ఆరోగ్య కేంద్రాల సేవలను ప్రజలు వినియోగించుకోలేదు.ఒకవైపు అర్బన్ హెల్త్ సెంటర్స్ వెలవెలబోతుంటే మరోవైపు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ప్రయివేటు ఆసుపత్రులు మాత్రం రోగులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లా ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గాలంటే స్థానికంగా ఆరోగ్య కేంద్రాల్లో అందించే వైద్య సేవలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చూడాలి.మదనపల్లె పట్టణంలో ఉన్న ఐదు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లపై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

# గ్రామీణ రైతులకు వ్యవసాయం పై అవగాహన

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం, జ్యోతి గ్రామం లో సభ నిర్వహించాము. ఇందులో భాగంగా రైతులకు డ్రిప్ ఇరిగేషన్, పురుగు మందుల పిచికారిలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, వరిలో సమగ్ర సస్యరక్షణ, పంట రక్షణ లింగాకర్షణ బుట్టలతో, పంచగవ్య తయారీ విధానం, వరిలో కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు, వ్యవసాయం లో వాడే మొబైల్ ఆప్స్ ల గురించి రైతులకు వివరించాము. యాభై మంది రైతులు ఈ సభకు హాజరు అయ్యారు. కొంత మంది రైతులు డ్రిప్ ఇరిగేషన్ గురించి అడగగా 90% సబ్సిడీ తో గవర్నమెంటు ప్రతి రైతుకు ఇస్తుందని చెప్పి వివరించాము. జ్యోతి గ్రామం లో ఎక్కువగా కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు కోరడమైనది. వరిలో సస్య రక్షణ చర్యలు కొరకు పంచగవ్య తయారీ విధానం రైతులకు వివరంగా చెప్పడం జరిగింది. పురుగు మందుల పిచికారి లో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించాము. లింగా కర్షణ బుట్టల మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఆప్, కిసాన్ యోజన ఆప్, అగ్రి మీడియా వీడియో ఆప్, ప్లాంటిక్స్ ఆప్‌ల గురించి రైతులు ఎలా వాటిని ఉపయోగించాలని వివరించడం జరిగింది. ఇందులో జ్యోతి గ్రామ రైతులు వ్యవసాయ కళాశాల ప్రోగ్రామ్ కి వచ్చిన విద్యార్థినీలు, ఊటుకూరు సెంటర్ కొ–ఆర్డినేటర్ అంకయ్య కుమార్, వ్యవసాయ కళాశాల ఉపాధ్యాయుడు పాండురంగ, సిద్ధవటం వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి, సిద్ధవటం ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి, రైతు సేవా కేంద్రం ఉద్యాన సహాయకులు శ్రీనాథ్ పాల్గొన్నారు.



# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఎలక్ట్రో సర్జ్ -2025

– హాజరైన వివిధ కళాశాలల బీటెక్ విద్యార్థులు




**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం "ఎలక్ట్రో సర్జ్ 2025" టెక్నికల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించి నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈసందర్భంగాప్రిన్సిపాల్ మాట్లాడు తూ ఇలాంటి టెక్నికల్ ఈవెంట్లు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ క్విజ్,పోస్టర్ ప్రెజెంటేషన్,ఎలక్ట్రో పజిల్, బ్రెయిన్ టీజర్,టెక్నో జామ్ వంటి వివిధ పోటీలు విద్యార్థులకు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య,మిట్స్, ఎంజేఆర్ ఇంజినీరింగ్ కళాశాలల నుండి విద్యార్థులుఉత్సాహంగాపాల్గొన్నారని, విద్యా ర్థుల సృజనాత్మకత,టెక్నికల్ నైపుణ్యా లను మెరుగుపరిచే ఈ కార్యక్రమం విద్యా ర్థుల నుంచివిశేషమైన స్పందనను అందు కుందని ఈసిఈ హెచ్ఓడి బి.డి.వెంకట రమణా రెడ్డి తెలిపారు.కార్యక్రమంలోకళాశాలఅధ్యాప కులువివిధకళాశాలలవిద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రెండు వందల పనిదినాలు కల్పించాలి

సిపిఐ లిబరేషన్ కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం పని దినాలు రెండు వందల రోజులు పెంచాలని సిపిఐ లిబరే షన్ జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య అన్నారు. శుక్రవారం ఉల్లిగడ్డ పోడు,పంచా యతీ బంగ్లామిట్ట ఉపాధి హామీ కూలీలు సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు భద్రత కల్పిం చడంలో అధికారులు ఘోరంగా విఫలమ య్యారన్నారు. వారికి పనికి తగినన్ని పని ముట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల వారికి మంచి చల్లని నీళ్ళు మజ్జిగ అందించాలని ఆయన కోరారు. షామీనా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. అన్ని రకాల వస్తువులు ఏర్పాటు చేయాల్సినఅవసరంఎంతైనాఉందని అన్నా రు.ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బయ్య ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు పిలుపు

టీడీపీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనగా 29. 3.2025 వ తేదీ శనివారం నాడు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్ధవటం మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఉదయం 9 గంటల లోపు నిర్వహి ంచాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి తెలియ జేయుచున్నాను.కార్యక్రమంలోని అప్డేట్ లను పార్టీ కార్యాలయంకు తెలియ జేయడం కొరకు పంచాయతీల వారీగా విధిగా ఫోటోలు తీసి 9603576162 నెంబర్ కు ద్వారా ఫార్వర్డ్ చేయగలరని తెలియజేయు చున్నాను.అనంతరం భాకరా పేట లోని టిడిపిసీనియర్‌నాయకుడు కాడే శ్రీనివాసులు నాయుడుఇంటిఎదురుగాఉన్న ఖాళీ స్థలంలో



ఉదయం 10 గంటలకు పార్టీ జెండా ఆవి ష్కరణ జరుగును. అందరు టిడిపి నాయ కులు,కార్యకర్తలు, పదాధికా రులు, యూనిట్ ఇంచార్జ్‌లు,బూత్‌ఇంచార్జ్ లు, పార్టీ అభి మానులు పాల్గొనగలరని తెలియజేస్తున్నాను.

# చేనేతలకు కూటమి ప్రభుత్వం మొండిచేయి

### కుటమి ప్రభుత్వంలో చేనేతల ఆకలి చావులు - రాష్ట్ర వైఎస్సార్సీపి బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయ భాస్కర్




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చేనేతలకు కూటమి ప్రభుత్వం మొండిచేయి చూపుతున్న వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు రాయచోటి వైయస్సార్ జిల్లా పార్టీ కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ప్రభుత్వంలో ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి 24 వేలు ఇచ్చి అన్ని విధాల వాళ్ళని ఆర్థికంగా ఆదుకున్నారు. కానీ ఈరోజు కూటమి ప్రభుత్వం 200 యూనిట్లు వరకు కరెంట్ బిల్లు ఉచితమని చెప్పి చేనేతలను నిలువున మోసం చేస్తున్నారు.జగన్ ప్రభుత్వంలో ఒక నెలకు 2 వేల రూపాయలు ముడిసరుకులకు గిట్టుబాటుగా వచ్చేదని ఈరోజు నెలకు 900 రూపాయలు నుంచి 1000 రూపాయల లోపే చేనేతలకు ఇస్తే చేనేతలను నిలువున మోసం చేయడానికి సిద్ధమవుతున్న దన్నారు. కుటుంబం ప్రభుత్యం. ఇకనైనా జగనన్న ప్రభుత్వం మాదిరి ఏడాదికి 24 వేల రూపాయలు ఇచ్చి మరియు చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల కరెంటు బిల్లు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేతలపైన చేనేతర వస్త్రాలపై జిఎస్టి ఎత్తివేసి చేనేత కళాకారులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. బీసీలను దూరం పెడుతూ పదవుల పందారంలో కుల వివక్షతతో అగ్రవర్ణ కులాలకు అగ్ర పీఠం వేసి బీసీలను కాలి కింద చెప్పులుగా చూస్తున్నారన్నారు. చేనేతకు చేనేత పరిశ్రమకు చేనేత కళాకారులకు అన్యాయం చేస్తే 2019లో వచ్చిన అన్ని సీట్లు కూడా మీకు రావు అని గుర్తుంచుకోవా లన్నారు. మూడు పార్టీలు కాదు 30 పార్టీలు ఏకమైన వచ్చిన వైఎస్సార్సీపీని ఓడించలేరన్నారు. చేనేత కళాకారుల వృత్తిని పూర్తిగా పోగొట్టి వారి ఆకలి చావులకు ఆత్మహత్యలకు కారణం అవుతున్నారు. దురదృష్టవశాత్తు మీ తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్ పావన మూర్తి ఆప్కో సంస్థను సర్వనాశనం చేయడమే కాకుండా, సహకార సంఘాల నాశనం చేస్తున్నారు. ప్రతినిత్యం ఆప్కో ఉద్యోగుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న అధికారులను, ఎన్ని ఫిర్యాదులు చేసిన చేనేత బౌలిశాఖ మంత్రి సవిత ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటలెక్చువల్ పరం అధ్యక్షులు జానం రవీంద్ర యాదవ్, అన్నమయ్య జిల్లా బీసీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు రేపన సంజీవయ్య పాల్గొన్నారు..

# టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

### - ఎన్టీఆర్ విగ్రహ పరిసరాలను శుభ్రం చేసిన తెలుగు తమ్ముళ్లు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మార్చి 29 అనగా నేడు (శనివారం) తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మదనపల్లి ఎన్టీఆర్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహాన్ని,పరిసరాలను ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలతో తెలుగు తమ్ముళ్లు శుక్రవారం శుభ్రం చేసి నేటి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం సిద్ధం చేశారు.జెసిబీ వేణు,డ్యాన్స్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలతో తెలుగు తమ్ముళ్లు పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ కూడలి వద్ద చెత్తను శుభ్రం చేసి పసుపునీటితో ఎన్టీఆర్ విగ్రహాన్ని శుభ్రం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించారని వారి అడుగుజాడలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడుగుబలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తెలుగుదేశం ప్రభుత్వ పాలన సాగిస్తున్నారన్నారు. మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా తెలుగుదేశం కార్యకర్తల కోసం అహర్నిశలు పనిచేస్తూ పార్టీని పటిష్టపరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకత్వంలో నేడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో కోన భాస్కర్,బిల్డర్ రామకృష్ణ,జయ చంద్ర,టిఎన్ఎస్ఎఫ్ ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ రంగస్వామి నాయుడు,శ్రీనివాసులు నాయుడు, సుధాకర్ నాయుడు,దుర్గా ప్రసాద్ (ముంబై దుర్గ) పూలకుంట హరి,లీలసాయి బాలాజీ,హెూటల్ శంకర,టైలర్ శీనా,కురవంక వినోద్ కుమార్,బాలు పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంత వేలంతో పంచాయతీకి ఆదాయం



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు పంచాయతీ వారపు సంతకు ఎంపీడీవో హరి నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఇందులో భాగంగా కూరగాయల వారపు సంత వేలం పాటను భజయంత్రి రామాంజులు రూ.407000/-రూపాయలకు వేలంలో సొంతం చేసు కున్నారు. స్థానికసర్పంచ్‌రహమాత్ బీ పంచాయతీ సెక్రటరీఅజాద్,టీడీపీమండల కన్వీనర్ పాల గిరిసిద్ధ,చెన్న కృష్ణ, కేశవులు, గాండ్లశివ ప్రసాద్,శివన్న,రవి,వెంకటస్వామి పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశాలకు అర్హత సాధించిన కోనేటి సౌమ్యశ్రీ



**నందలూరు, మేజర్‌న్యూస్:** నందలూరు మండలం, నాగిరెడ్డి పల్లి హరిజనవారికి చెందిన కోనేటి సౌమ్యశ్రీ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. మంగళవారం ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. కోనేటి సౌమ్యశ్రీ విభ ఏరుడైట్ హై స్కూల్లో ఐదవ తరగతి చదివింది . కోనేటి సౌమ్యశ్రీ నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత కావడం పట్ల పలువుర హర్షం వ్యక్తం చేశారు. పుల్లంపేటలోని శ్రీ సౌమ్యనాథ స్వామి నవోదయ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ అధ్యాపకులు సాధు రాము ఆధ్వర్యంలో కోనేటి సౌమ్యశ్రీ నవోదయ పరీక్షకు హాజరైనట్లు తల్లిదండ్రులు తెలియజేశారు.

# బండకిందపల్లె రహమనీయ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

### - పాల్గొన్న నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని బండకిందపల్లిలో రహమనీయ మసీదులో చివరి శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో స్థానిక ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారందరికీ ఆయన ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా అహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా రోజా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు,స్థానికులతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు. అదే విధంగా రంజాన్,ఉగాది ఒకరోజు వ్యవధిలో రావడం సంతోషకరమైన విషయమన్నారు. హిందూ, ముస్లింలు సోదరభావంతో పండుగలను జరుపుకొనిమతసామరస్యాన్నిచాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,మదనపల్లె నియోజకవర్గం ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీచౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు

### - జయప్రదం ఆలయ కమిటీ సభ్యుల పిలుపు - ఆలయ ప్రాంగణంలో కరపత్రాలు ఆవిష్కరణ




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నేటి నుండి ఏప్రిల్ 1వ తేది వరకు శ్రీచౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతాయని శ్రీచౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ మరియు జ్యోతి ఉత్సవ ఆహ్వాన కమిటీ ప్రకటించింది.శుక్రవారం స్థానిక శ్రీచౌడేశ్వరి దేవి దేవి ఆలయం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీచౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్ మాట్లాడుతూ శనివారం నుండి మొదలయ్యే శ్రీచౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు అత్యంత వైభవంగా మంగళవారం వరకు కొనసాగుతాయని ప్రకటించారు.అమ్మవారికి దీలు మోయట,అగ్నిగుండ ప్రవేశం,జ్యోతి ఉత్సవం,అమ్మవారి లైటింగ్,పుష్ప పల్లకి ఊరేగింపు,ఉట్ల తిరుణాల శోభాయమానంగా కొనసాగుతాయన్నారు.ఉత్సవాలను పురస్కరించుకొని ఎక్కడ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు.కావున ఈ ఉత్సవాలలో పెద్ద ఎత్తున అమ్మవారి భక్తులు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.శ్రీచౌడేశ్వరి దేవి దేవస్థానం మరియు తోగటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగే శ్రీచౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ,గౌరవ ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,ఆర్.నీలకంఠ,బండి నాగరాజు,కె.వి.నాగరాజు,జి లక్ష్మీ నారాయణ, ఆర్.కె.మోహన్,శ్రీరామ్ చినబాబు,ఉప్పు రామచంద్ర,నార్నవరం వెంకటేష్ తదితరులు మాట్లాడుతూశనివారం వెండి అలం కరణలో అమ్మవారు భక్తులకు దర్శన మిస్తార న్నారు. అదే విధంగా ఉదయం నుంచి సాయ ంత్రం వరకు దీలు మోయడం జరుగుతుం దని స్పష్టం చేశారు.ఆదివారం మూలవిరా ట్టులైన శ్రీగణపతి,శ్రీచౌడేశ్వరిదేవి,శ్రీసుబ్ర హ్మణ్యస్వామిలకు పంచామృతాభిషేకము, సాయంత్రం విశేషాలు అలంకరణ అలాగే రాత్రి సింహ వాహనంపైపుష్పంపల్లకిలోఅమ్మవారి ఊరేగింపు విద్యుత్ దీపాలు, బ్యాండ్ మేళాలు,పిల్లన గ్రోవివాయిద్యాలు,కాట్పాడినాయాండి నృత్యాలు చెక్కభజనలు వానం బాడీ డ్రమ్స్ నడుమ ఊరేగింపు,జ్యోతి ఉత్సవం జరుగుతాయని తెలిపారు.సోమ వారం తోగత వీర క్షత్రియ సంఘంచే చలివేంద్రం ఏర్పాటు,ఉట్ల తిరునాల,మంగళ వారం జ్యోతి ప్రసాద వినియోగం,అమ్మవారి లడ్డు,చీరలు నాణెముల వేలం జరుగుతుందని వెల్లడించారు.

# మానవత సేవలు అభినందనీయం

– తహసిల్దార్ నరసింహ కుమార్ – మానవత డైరి ఆవిష్కరణలో తహసిల్దార్ నరసింహ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దుఃఖ సమయాలలో ఉన్న వారికీ మేమున్నామంటూ ప్రేమాను రాగాలతో సేవలందించేలా అనునిత్యం కృషి చేస్తున్న మానవత సంస్థ వ్యవస్థాపకులు యన్రామచంద్ర రెడ్డికి వారి టీంకు ఇంచార్జి తహసిల్దార్ నరసింహా కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయ చోటి పట్టణంలో మానవత అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ బాష, సెక్రెటరి అంకం జయచంద్ర రెడ్డి అధ్యక్షతన మానవత డైరి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానవత వ్యవస్థాపకులు యాన్ రామచంద్ర రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ సైకం వంశి రెడ్డి లు అతిదిలుగా పాల్గొని డైరి ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా మానవత సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయ డం అభి నందనీయమన్నారు. ఎంతో అనుభవంతో కూడిన సభ్యులచే మానవత సంస్థ సేవా కార్యక్రమాలలో విశేషమైన ప్రజాదరణ పొందిన సంస్థ మానవత సంస్థే అని కొనియాడారు. భవిషత్తులో కుడా ఈ సంస్థ ప్రజలకు ఉపయోగ కరమైన సేవల ఒదించాలని మనస్పూర్తిగా కోరుకొంటున్నా నన్నారు. అనంతరం తహసిల్దార్ నరసింహ కుమార్, డిప్యూటి తహసిల్దార్ సైకం వంశి రెడ్డి ఇతరులను దుస్సాలవతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రకమిటీసభ్యులుగోపి, అవటాలరామంజులురెడ్డి, ఎన్ సహదేవరెడ్డి, రాయచోటి శాఖ చైర్మన్ శివ గంగిరెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి. జిల్లా శాంతి డైరెక్టర్ భోజనపు శివ రామకృష్ణ, కో చైర్మన్ షకీల్, కన్వీనర్ చింతంరెడ్డి వెంకట్రామిరెడ్డి, మానవతా సభ్యులు చంగల్ రెడ్డి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని పీలేరు ముస్లిం మత పెద్దల నిరసన



**పీలేరు మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అన్నమయ్య జిల్లా, పీలేరు పట్టణంలోని అన్ని మసీదుల్లో శుక్రవారం నల్ల రిబ్బన్లతో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింల హక్కులకు తీవ్ర నష్టం కలగనుందని, వక్ఫ్ ఆస్తుల పరి రక్షణకు ఇది ప్రమాదకరమని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందిన వని, వాటిపై ఏ విధమైన ప్రభుత్వ జోక్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ బిల్లుతో ముస్లిం మైనారిటీ హక్కులు హరించి పోతా యనిఆందోళనవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో జామియా మస్జిద్ ముత్తవల్లి అల్లాఉద్దీన్, హజరత్ ముక్తి, అబ్దుల్లా, షేక్ షాకీర్, ఆబిద్, ఉబేదుల్లా, దావుద్, ఖాజా, పెద్ద సంఖ్యలో రాజకీయరహితంగా ముస్లిం యువత, ఆటో డ్రైవర్లుఈనిరసనకార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎరువుల వినియోగంపై అవగాహన సదస్సు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని నాలుగవ రైతు సేవా కేంద్రం నందు రైతులకు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి భూ ఆరోగ్య పలితాల పత్రం ఆధారంగా పంటలకు ఎరువులు విని యోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ టి ఏ కవిత, సహాయ వ్యవ సాయ సంచాలకులు, భూ ఆరోగ్య ఫలితా లను తెలుసుకొని భూసార పరీక్ష కేంద్రం సూచించిన విధంగా ఎరువులు వినియోగం చేస్తే భూములు ఆరోగ్యం కాపాడుతూ ఎరువులపై ఖర్చులు తగ్గించుకొని అధిక దిగుబడులు పొంద వచ్చునని ఏడిఏ కవిత తెలిపారు. 20 24 25 సంవత్సరాలలో భూసార పరీక్ష ఫలి తాలలో వచ్చిన 920 మంది రైతులకు ఫలి తాలు ఆధారంగా రైతులచే ఎరువులు వేయి ంచి రైతులు అధిక దిగుబడులు పొందేలా కృషి చేయాలని ఆమె ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి జి సుధాకర్ మాట్లా డుతూ భూ ఆరోగ్య ఫలితాల పత్రం ఆధా రంగా ఎలా ఎరువులు ఎలా వేయాలో రైతు సేవా కేంద్ర సిబ్బందికి, రైతులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి భాస్కర్, మండలానికి చెందిన రైతు సేవా కేంద్రాల్లో పని చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కలిసిన పోతుల సాయినాథ్...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ రాయచోటిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ టి వెంకటరత్నం ని మర్యాద పూర్వ కంగా కలిసి శాలువా కప్పి సన్మానించి పూల గుచ్చం అందజేశారు. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ టి వెంకటరత్నంతో పోతుల సాయి నాథ్ నియోజకవర్గ సమస్యలను ఇరువురు చర్చించుకున్నారు. ఈకార్యక్రమంలో ముల కలచెరువుమండలజనసేన ప్రధాన కార్యదర్శి సుదర్శన్, హీరోహొండాషోరూంసూరి, ఆవు లశంకర, పవన్‌రెడ్డి, నాని అర్జున్ పాల్గొన్నారు.

# 30,31వ తేదీల్లో యధావిధిగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలు

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** మార్చి 30, 31వ తేదీలలో పబ్లిక్ హాలిడేల నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మినహాయింపు ఉందని, అనగా 30 31 వ తేదీల్లో ఉగాది రంజాన్ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యా లయంకు ఎటువంటి సెలవు లేదనీ, యధా విధిగా కార్యాలయాలలో విధులు కొనసాగు తాయని పుల్లంపేట సబ్ రిజిస్టర్ తెలియ జేశారు. కావున 30, 31వ తేదీలలో ప్రజ లు సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు లావా దేవీలు కొనసాగించవచ్చుని, సేవలు విని యోగించుకోవచ్చని ఆయన తెలియజేశారు.




# నెల్లూరులో సన్మానం అందుకున్న అన్నమయ్య జిల్లా కవులు

**రాజంపేట, మేజర్ న్యూస్ :** విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని నెల్లూరుకు చెందిన కేంద్ర ప్రభుత్వ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం వారు నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో అన్నమయ్య జిల్లాకు చెందిన కవి పండితులు పాల్గొని కవితలు వినిపించి ఘన సన్మానం అందుకున్నారు. నెల్లూరు సమీపంలోని వెంకటాచలంలో ఏర్పాటైన ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ పర్యవేక్షణలో శుక్రవారం శతాధిక కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ప్రముఖ తెలుగు పండితులు, కవి, రచయిత గంగనపల్లి వెంకటరమణ, చిత్రలేఖన ఉపాధ్యాయుడు, ప్రముఖ ఇంద్రజాలికుడు యూపీ రాయుడు, చిట్వేలుకు చెందిన ఉపాధ్యాయులు దొండ్ల వాగు శ్రీనివాస్, తాళ్లపాక గ్రామానికి చెందిన బాలరాజు జనార్దన్ రాజు తమ కవితలను వినిపించారు. ఇందులో గంగనపల్లి వెంకటరమణ ఉగాది లక్ష్మికి స్వాగతం... శుభ స్వాగతం... అంటూ కవితా గానం చేశారు.



ఓ మనిషీ.. ఇక మిగిలేదేముంది ? చెప్పేదేముంది ? అంటూ యూపీ రాయుడు గేయ కవిత, ఒక్క వాన పేరుతో చిట్వేలుకు చెందిన ఉపాధ్యాయులు దొండ్లవాగు శ్రీనివాస్, ఉగాది ఆకాంక్షలు పేరుతో బాలరాజు జనార్దన్ రాజులు ఆలపించిన కవితలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా కార్యక్రమానిర్వాహకులు శాలువా ప్రశంసా పత్రం జ్ఞాపికలతో కవులను ఘనంగా సత్కరించారు.

# మెప్మా బలోపేతానికి నూతన పథకాలను తీసుకొస్తున్నాం

– అన్నమయ్య జిల్లా మెప్మా పిడి కిరణ్ కుమార్ వెల్లడి





**మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ :** మెప్మా, ఎస్.ఎస్.సి గ్రూపుల బలోపేతానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటోందని, ఏప్రిల్ మొదటి వారంలో మరిన్ని కొత్త పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు అన్నమయ్య జిల్లా పిడి కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మదనపల్లి మెప్మా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.జి గ్రూపులు, ఆర్పీలతో నిర్వహించిన సమా వేశానికిపిడిముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొత్తగా సభ్యులను చేర్చుకోవాలని, 10 మంది కంటేతక్కువఉన్నగ్రూపులలో కొత్త సభ్యులను చేర్పించాలని, పురుషులతోసంఘాలను ఏర్పా టు చేసి ఎస్.ఎస్.జిలను బలోపేతం చేయా లనిసూచించారు. మున్సిపల్ కమిషనర్ కె. ప్రమీల, మదనపల్లిమెప్మాఅధికారి మధు సూ దన్‌రెడ్డి, రిసోర్స్‌పర్సన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీమార్కండేయ స్వామి ఆలయ అభివృద్ధి కోనేటి సులోచన విరాళం

– ఆలయ కమిటీ సభ్యులకు రూ.30 వేలు అందజేత



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట నందు నిర్మిస్తున్న శ్రీమార్కండేయ శివాలయం అభివృద్ధికి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ (హెచ్ఆర్ పిసిపి) స్టేట్ వైస్ చైర్మన్,డాక్టరేట్ గ్రహీత కోనేటి సులోచన తనవంతు సహకారం అందించారు.శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.30 వేలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా కోనేటి సులోచన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు ఆలయాలు నిదర్శనమన్నారు.హిందూ వారసత్వ సంపదకు దేవాలయాలు చిహ్నాలు అన్నారు.హైందవ ధర్మ పరిరక్షణకు హిందువులంతా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.అదేవిధంగా శ్రీమార్కండేయ స్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తున్నారని కితాబునిచ్చారు.భవిష్యత్తులో ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన కోనేటి సులోచనకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆ శ్రీమార్కండేయ స్వామి ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

# వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని సుండుపల్లి ముస్లిం మత పెద్దల నిరసన




**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి అల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సుండుపల్లి మండలంలోని అన్ని మసీదుల్లో శుక్రవారం నల్ల రిబ్బన్లతో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింల హక్కులకు తీవ్ర నష్టం కలగనుందని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఇది ప్రమాదకరమని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందినవని, వాటిపై ఏ విధమైన ప్రభుత్వ జోక్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ బిల్లుతో ముస్లిం మైనారిటీ హక్కులు హరించి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రహిమానియా మసీద్ పెద్దలు. రెహమాన్ ఖాన్. భాషా ఖాన్. మస్తాన్. రాజకీయరహితంగాముస్లింయువత,ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిత్యపూజస్వామి హుండీ లెక్కింపు

**సిద్ధవటం మేజర్న్యూస్ :** మండలంలోని నిత్య పూజ స్వామి ఆలయ హుండీ లెక్కింపు శుక్రవారం నిత్య పూజ కోనలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి ఆలయ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 27 నుండి, మార్చి 28 ఇది వరకు హుండీలను లెక్కించగా భక్తులు ఇచ్చిన కానుకలు 72 వేల, 470 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జనార్ధన్ హెడ్ కానిస్టేబుల్ రమణ, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ సురేంద్రబాబు, మెసెంజర్సతీష్,ఆలయసిబ్బందిచంద్ర అర్చకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి - మత సామరస్యానికి ప్రతీక రంజాన్ - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి పట్టణంలోని ఫ్రూట్స్ మండీల ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సర్వమతాల సారాంశం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన ప్రార్థనలు, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున నేడు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఎంతో నిష్టగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ప్రతి ఒక్కరూ అల్లా మన్ననలు పొందాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. రాబోయే రోజులలో హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి జీవించి అన్నమయ్య జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి మూడు పూటలా నమాజ్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అల్లాను ప్రార్థిస్తు న్నానన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విందుకు హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికా రులు, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.





# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కలికిరి మేజర్న్యూస్:** ఉచిత కంటి వైద్య శిబిరానికి విజయ స్పందన లబించిందని సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ వారు తెలియజేశారు. శుక్రవారం స్థానిక మండలంలోని మేడికుర్తి గ్రామపంచాయతీ నందు సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం ఎల్ వి ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ ప్రోత్సాహంతో చేపట్టిన నేత్ర వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని మేడికుర్తి గ్రామం చుట్టు పక్కల పల్లె ప్రజలు వచ్చి కంటి వైద్య చికిత్స చేయించుకుని ఉచితంగా మందులు, ఆపరేషన్ చేయు వారికి ఆపరేషన్ చేయడానికి తగిన ఏర్పాటు చేశారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టినందుకు ప్రజలు చాలా సంతోషం వ్యక్తం




చేశారు. బయటకు వెళ్లి చేపించుకోవడం చాలా కష్టంగా ఉందని ఎక్కడ చేపించుకోవాలో తెలియక కంటి సమస్యతో చాలా మంది ఇబ్బంది పడుతున్నామని పల్లెటూర్లలో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ షేక్. రియాజుల్లా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ప్రజల సహకారం ఉంటే ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకెన్నో చేపడతాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ షేక్ రియాజుల్లా ట్రెజరర్ యస్.ఇనయతుల్లా సేవా సంకల్పచారిటబుల్ట్రస్ట్సభ్యులు పి. పుష్పకుమారి, శ్రీలక్ష్మి,అలీ,ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య సిబ్బంది జి.శ్రావణి, కే . శిరీన్, వంశీ మేడి కుర్తి నవ జవాన్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మదనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అమరనాథ్ రెడ్డి విజయం

– ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యక్షులుగా మనోహర్ గౌడ్,ఏ.వి.శివకుమార్ రెడ్డి ఎన్నిక



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ అమరనాథ్ రెడ్డి విజయం సాధించారు. న్యాయవాదుల సంఘం భవనం నందు శుక్రవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు హెూరాహెూరిగా జరిగాయి.ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా బి.అమర నాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా మనోహర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా ఏ.వి. శివకుమార్ రెడ్డి,జాయింట్ సెక్రటరీగా సోమశేఖర్ ఎంపికయ్యారు.అలాగే 12 మంది ఈసీ మెంబర్లకుగాను 11 మంది ఏకగ్రీవం కాగా ఒక మెంబరు స్థానానికి జే.ఎస్.జస్వంత్ కృష్ణ,మహమ్మద్ రఫీలు పోటీపడగా జే.ఎస్. జస్వంత్కృష్ణ115 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.మహిళ ప్రతినిధిగా ఏ.సుజాత విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో మొత్తం 283 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తానని ఆయన తెలిపారు.న్యాయవాదులకు అన్నివిధాల అండగా ఉంటానని,వారి హక్కుల సాధన కోసం ఎల్లప్పుడు ముందుంటానని స్పష్టం చేశారు.అదేవిధంగా తన విజయానికి సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనతోపాటు బార్ అసోసియేషనుకు ఎంపికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

# ఉమ్మడి కడప జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ షటిల్ పోటీలు

**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలంలో గల రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో స్మాషర్స్ షటిల్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా స్థాయిలో బ్యాడ్మింటన్ షటిల్ పోటీలు ఈనెల 30 31వ తేదీలలో నిర్వహిస్తామని నిర్వాహకులు ఎస్ఐ శ్రీధర్ బాబు , సంఘ్ నాయకులు రవి ప్రకాష్, రవిశంకర్ , పి.ఇ. కె .మూర్తి లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో కూడా మేము ఉమ్మడి కడప జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించామని ఇంత విజయవంతంగా ఇలా నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సుమారు 30 నుండి 50 చెట్లు ఈ పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. శ్వాసస్ గ్రూప్ సభ్యులు వారి అర్హతకు బట్టి ఇచ్చిన విరాళాలతో ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. పాల్గొన్న ప్రతి జట్టుకు మెడల్స్ ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. మహి టోర్నమెంటు నిర్వాహకులుగా డాక్టర్ హీరేందర్ సింగ్, అడ్వకేట్ మోహన్ ,అఖిల్, రాఘవ



మరియు మిగతా సభ్యులు, మిత్రులుతో కలుపుకొని ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఎ టోర్నమెంట్లో పాల్గొనదొచ్చిన క్రీడాకారులు తమ పేర్లను 30వ తేదీ ఉదయం లోపల నమోదు చేసుకోవాలని అన్నారు.. పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.9533440567, 8500227890

# రాజ్యాధికారం కోసం బీసీలు సమన్వయంతో ముందుకు సాగాలి

– బీసీలను అన్ని రాజకీయ పార్టీలు వాడుకొని వదిలేస్తున్నాయి – బీసీ ఐక్యవేదిక ఆత్మీయ సమావేశంలో వక్తల తీర్మానం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బీసీలందరూ పరస్పరం అందరినీ కలుపుకొని సంఘటితం కావాలని బీసీ ఐక్యవేదిక ఆత్మీయ సమావేశంలో వక్తల పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక గొల్లపల్లి రింగ్ రోడ్డు నందు గల శ్రీరస్తు కళ్యాణమండపం నందు బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాలు,బీసీ కులసంఘాల నాయకులు,ప్రతి నిధులు హాజరై తమ గొంతుకను వినిపించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బిసిలంతా ఐకమత్యంతో కలసి ముందుకు సాగినప్పుడు మాత్రమే అన్ని రంగాలలోనూ అవకాశాలు వస్తాయి, రాజ్యాధికారం దక్కుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఆ దిశగా ముందడుగు వేయడానికి ఇప్పటినుంచే ప్రయత్నాలు ప్రారంభించాలని ఆకాంక్షించారు.బీసీలలో 95 కులాలు ఉన్నాయని, అందులో సంఘాలను కులాలను నేరుగా కలిసి పరస్పరం సమన్వయం చేసుకొని సంఘటితంగా ముందుకు సాగాలని అప్పుడే అన్ని రాజకీయ పార్టీలు బీసీల బలాన్ని గుర్తించి అవకాశాలు ఇస్తాయని తెలిపారు.ఇప్పటి వరకు బీసీలను అన్ని రాజకీయ పార్టీలు వాడుకొని వదిలేస్తున్నా యిని అవేదన వ్యక్తం చేశారు.బీసీల కులగనన జరిగి నప్పుడు మాత్రమే బీసీలకు భవిష్యత్తు ఉంటుందని అందు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు.బీసీలు రాజకీయ పదవులు అలంకరించినప్పుడు మాత్రమే తమ గలాన్ని శాసనసభ,పార్లమెంటుతో పాటు స్థానిక సంస్థల్లో వినిపించి జాతిని అభివృద్ధి చేసుకోవడ –నికి వీలు కలుగుతుందన్నారు.బీసీలంతా తమ పిల్లలను విద్యా వంతులుగా ప్రోత్సహించాలని అప్పుడే అవకాశాలు అందిపుచ్చు కోవడానికి వీలు కలుగుతుందని సూచించారు.రానున్న రోజుల్లో బీసీలు ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులుగా పోటీ పడాలని ఆ దిశగా కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు.అన్ని పార్టీల జండాలు మోస్తున్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా,విద్యా ఉద్యోగాల పరంగా వెనుకబడి ఉండారని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీలలో నెలకొన్న అనైక్యత కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా బీసీలు బీసీలకే అడ్డుపడటం మాని కలుపుకుపోయే పరిస్థితులను ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పొదల నరసింహులు,జన్నె రాజేంద్ర నాయుడు,గంపల గంగరాజు,సుబ్రహ్మణ్యం,డాన్స్ రెడ్డెన్న,సహజీవన్ బాబు,ఈశ్వరయ్య,మోడెం నాగరాజు, మౌలాలి, సుబ్రహ్మణ్యం,కృష్ణమూర్తి,ఇస్మాయిల్,బెస్త రమణ,బండి ఆనంద్,జె.రెడ్డప్ప,సురేంద్ర,పురం సహదేవ,కొత్తవారిపల్లి వెంకటరమణ,నరసింహులు యాదవ్,కట్ట గంగులప్పతోపాటు వివిధ బీసీ సంఘాల నాయకులు,ప్రతి నిధులు,మహిళా కమిటీల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవం సందర్భముగా తుమ్మల హరినాథ్‌కు సన్మానం



**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ :** ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 27 న జరుపుకుంటారు. అంతర్జాతీయ రంగస్థల నాటక సంస్థ 1961లో ఈ దినోత్సవాన్ని మొదట ఏర్పాటు చేసింది. ప్రతి సంవత్సరం నాటక ప్రదర్శనల ద్వారా ప్రపంచవ్యాప్తంగా వేదికలపై కళాకారులతో అప్పటి నుండి ఇప్పటివరకు నిర్వహించబడుతుంది. మరుగున పడుతున్న కళాకారులను ఆదరిస్తూ కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి లోని శ్రీ విద్యా గణపతి రంగస్థల కళామందిరం నందు ప్రపంచ రంగస్థల దినోత్స వం సందర్భముగా ఈ ఏడాదికి గాను మార్చ్ 27 గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సకల కళారంగం – ఆల్ ఇండియా కళారంగ సంస్థ తెలుగు, తమిళం, కన్నడ పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలు చేసిన పలువురు కళాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మం డలం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లె కి చెందిన రంగస్థల కళాకారుడు తుమ్మల హరనాథ్ ను ఆల్ ఇండియాకళారంగం వ్యవస్థాపక అధ్యక్షులు మాడుగులసుదీర్,శాలువతోసన్మానించి మెమెం టోను, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈకార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, తమిళనాడుకు చెందినఆల్ ఇండియా కళారంగం కమిటీ సభ్యులు ఎం. రవివర్మ, వంగపండు కృష్ణ, హెచ్. ఎన్. శ్రీనాథ్, ఆల్ ఇండియా కళా రంగం తమిళనాడు కన్వీనర్‌శంకరనారాయణ,కర్ణాటకకన్వీనర్ శ్రీని వాస్ ,రాము , బాలకృష్ణ,శంకరయ్యపాల్గొన్నారు.



# రాఘవ రాజు పురంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజపురం ప్రధాన రహదారి వద్ద ఉన్న మసీదు నబవి నందు ముస్లింలకు వైసీపీ నాయకులకు ఇఫ్తార్ విందును సయ్యద్ మొహమ్మద్, షాజహాన్, షానవాజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు రామిరెడ్డి ధ్వజారెడ్డి తోపాటు వైసీపీ చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా రంజాన్ మాసం నందు ఉపవాస ప్రార్థనలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, కే సుబ్బారెడ్డి, రమేష్ నాగేంద్ర జడ్పిటిసి పాలెం రత్నమ్మ చంద్ర, ఆర్వి రమణ తదితరులు పాల్గొన్నారు.



# 30 నుంచి శ్రీరామనవమి వారోత్సవాలు



**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని నీలకంఠ రావు పేటలో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో ఉగాది పర్వదినం నుంచి ఏప్రిల్ 6 వరకు ఉగాది వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఆర్యవైశ్య కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఏప్రిల్ 6 తేదీన ఆదివారం ఉదయం 11-15 గంటలకు ఆదివారం ఆలయంలో మహా గణపతి పూజలు. స్వస్తివాచకం. పంచామృత అభిషేకాలు. ఉంటుందన్నారు. అనంతరం ఉభయ దాతల పూజలు. స్వామివారికి అలంకా రాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం శాశ్వత కళ్యాణ దాతలు ఆశీస్సులు పొందుతారుఅన్నారు.అనంతరం అన్న దాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని , చిట్లూరు గ్రామం ఏకిల పల్లెలోశుక్రవారం టిడిపి సభ్యత్వం కార్డ్ లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో, రాయచోటి నియోజకవర్గం టిడిపి యువ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనలతో, రామాపురం మండలం టిడిపి యువ నాయకుడు గాలివిటీ సురేందర్ రెడ్డి. రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వక కార్యదర్శి, 48 బూత్ ఇంచార్జ్ తుమ్మల ఓబులేసు , క్లస్టర్ ఇంచార్జ్ చింత పిచ్చల రామకృష్ణ గౌడ్, టిడిపి యువ నాయకుడు దేవదర్శన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ, బసిరెడ్డి, నరసింహులు, గణేష్, నరసింహులు పంపిణీ చేశారు.కార్యక్రమంలోటిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# లవణ కణాలు తగ్గకుండా జాగ్రత్త వహించండి

మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని, గర్భవతులు బాలింతలు, చిన్నపిల్లలు వయోవృద్ధులు వేసవి దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త వహించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు అన్నారు మండల కేంద్రమైన సిద్దవటం ముదిరాజ్ కాలనీలో శుక్రవారం డ్రైడే, ఫ్రైడే సందర్భంగా ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని మురికి నీరు నిల్వ ఉన్నచో లార్వా ఉత్పత్తి చెంది విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని దోమల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు తెలియజేశారు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని వృద్ధులు గర్భవతులు చిన్నపిల్లలు బాలింతలు జాగ్రత్త వహించాలని శరీరంలో ఉన్న లవణకణాలు తగ్గకుండా మజ్జిగ మంచినీరు తీసుకొని శరీరంలో ఉన్న లవణ కణాలు తగ్గకుండా జాగ్రత్త వహించాలని వడదెబ్బ నివారణకు ప్రతి ఒక్కరూ గొడుగు వాడి కుండలో ఉన్న మంచినీళ్లు త్రాగాలని ఆయన అన్నారు ఈ కార్యక్ర మంలో పీ కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ మౌలాలి, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మమ్మ, శారద, ఆశ వర్కర్ ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మాలతి



**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా టిడిపి మహిళా సీని యర్ నేత మాజీ జడ్పిటిసి మాలతి ఎన్నికయ్యారు. మండలంలోని పత్తేగడ పంచాయితీ తెల్లగుట్ట పల్లికి చెందిన ఆమె గత 20 సంవత్సరాలుగా పార్టీకి ఎన్నో సేవలు అందించి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. జెడ్పీటీసీ గా పని చేసిన అనుభవం ఉన్నందున ఆమెకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# రైలు కింద పడి యువకుడు మృతి



**రాజంపేట క్రైం ,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం బాలు స్టూడియో యజమాని ఓలేటి రామాంజ నేయులు (29)రైలు కిందపడి ఆత్మహత్య చేసుకు న్నాడు.మృతుడు పుల్లంపేట మండలం బావికాడపల్లి చెందిన వ్యక్తిగా కాగా, ఏడాది క్రితం వివాహం అయింది.భార్య అనారోగ్యంతో పుట్టింటికి వెళ్లడం, వ్యసనా లతో అప్పులు అధికం కావడంతో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టుగా తెలియ వచ్చింది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జాబ్ మేళాలో 7 మంది అభ్యర్థులు ఎంపిక... టిఓ నాగరాజు




**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లెలోని టి ఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాలో ఏడు మంది అభ్యర్థులు ఎంపికైనట్లు ట్రైనింగ్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 12 మంది నిరుద్యోగులు హాజరుకాగా ఏడు మంది ముత్తూట్ ఫైనాన్స్ ప్రతినిధి పవన్ కళ్యాణ్, హుండాయ్ ప్రతినిధి రవితేజ హాజరై ఏడు మందిని ఎంపిక చేసుకొని వారికి రూ 15000, రూ 20000జీతంతోఎంపికచేసుకున్నారు. ఈసందర్భంగాటిఓనాగరాజు మాట్లాడుతూతంబళ్లపల్లెఐటిఐలోప్రతినెలాజరిగే జాబ్ మేళాలో నిరుద్యోగులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొంది నిరుద్యోగ నిర్మూలన చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలనికోరారు. ఈజాబ్‌మేళా కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డిసిస్కిల్‌హబ్ కోఆర్డినేటర్ చౌడయ్య, ఐటిఐ అధ్యాపక బృందం, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# మంచాలమ్మ జాతర

**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని రాచపల్లి పంచాయతీ లో వెలిసిన శ్రీ మంచాలమ్మ జాతర ఈనెల 31 సోమవారం నిండు తిరుణాల ఏప్రిల్ 1 మంగళవారం. మైల్ తిరుణాల నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కొవ్వూరు వంశీకులు అమ్మవారికి విశేష పూజలు అమ్మ వారికి సారె తో పాటు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. పూజలు అనంతరం అమ్మవారికి సర్వంగా సుందరంగా పట్టు వస్త్రాల తో అలంకరిస్తారు. ఆదివారం రాత్రి మొదటిగా ఆలయం నుంచి కొవ్వూరు వాండ్ల పల్లెకు అమ్మవారిని తీసుకువెళ్లి గ్రామంలోనే ఆదివారం రాత్రి అంతా ప్రతి పల్లెలో భజన బజంత్రీల మధ్య ఊరేగించుకొని తెల్లవారి ఉదయానికల్లా అమ్మవారిని ఆలయంలో ఉంచుతారు. అనంతరం మొక్కుబడి ఉన్నవారు అమ్మవారి ఎదురుగా మొక్కుబడుతారు. ఈ జాతరకు రామాపురం మండలం కాకుండా ఇతర మండలాల నుంచి కడప. రాయచోటి. పట్టణాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ప్రజలు మహిళలు హాజరవుతారు. ఈ జాతరలో పోలీసులు గట్టి పందోబస్తు ఏర్పాటు చేస్తారు.



# భూసార పరీక్షల ఆధారంగా వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధ్యం

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రా నాయక్



**కురబలకోట, మేజర్‌న్యూస్ :** భూసార పరీక్షల ఆధారంగా వ్యవసాయం లో అధిక దిగుబడులు సాధ్యం అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రా నాయక్ రైతులను కోరారు. శుక్రవారం కురబలకోట మండలం చింతమాకులపల్లి గ్రామంలో రైతులకు భూసార పరీక్షల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో అధిక దిగుబడులు రావాలంటే భూసార పరీక్షలు చాలా అవసరం అని అన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలకు ఎరువుల వినియోగం చేయవచ్చని అన్నారు. ప్రతి రైతు వ్యవసాయ పంటల్లో మార్పులు చేయాలని అన్నారు. రైతులు పంటల్లో తక్కువ పెట్టు బడితో ఎక్కువ లాభాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూసార పరీక్షల ద్వారా మొక్కలు ఎదుగుదలకు అవసరమైన ముఖ్య పోషకాలు మన పొలంలో సరిపడ ఉన్నాయాలేవాఅనితెలుసుకోవచ్చని అన్నారు. ఒక వేళ తక్కువ స్థాయిలో ఉన్నట్లైతే వాటిని సవరించి తక్కువ మోతాదులో ఎరువులు దీని ద్వారా వ్యహాసాయం లాభసాటిగా కావ డమే కాకుండా నేల మరియు వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాధ,రైతుసేవాకేంద్రంసహాయకులు స్వాతి, రాధ ,ఖాన్,కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

- 10 మంది విద్యార్థులకు ఉద్యోగాలు




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక రంగ సముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాల నందు శుక్రవారం ఆల్ డిజి టెక్ బెంగళూర్/చెన్నై వారి సహకారంతో క్యాంపస్ డ్రైవ్ నిర్వహిం చారు. ఈ డ్రైవులో 60 మంది విద్యార్థులకి రాత పరీక్ష,గ్రూప్ డిస్కషన్,హెచ్.ఆర్ తదితర రౌండ్లు నిర్వహించగా 10 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అంద చేశారు. ఎంపికైన విద్యార్థులకు 2.4 లక్షల వార్షిక వేతనం అంద జేస్తారు. ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ బి.రాజేంద్ర నాయక్,కంపెణి హెచ్. ఆర్స్ బాబా ఫక్రుద్దీన్,యాస్మీన్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్స్ లోకేష్,మహబూబ్ బాషా, తదితరులు అభినందించారు.

# నేటి దినపత్రిక సూర్య వార్తకు కదిలిన పంచాయతీ




గతంలో కాలవ పూడి పోయి చెట్లు మలిచిన (ఫైల్ ఫోటో)



కాలువను పునర్నించిన దృశ్యం

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీలో గల అరవపల్లి సహకార బ్యాంకు నుండి గాంధీనగర్ కు వెళ్లే రహదారి పూర్తిగా నేలమట్టం అయిందని నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించిన రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతి..!లి అన్న కథనానికి మేజర్ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ మరియు కార్యదర్శి సురేష్ కలిసి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి కాలువను గురువారం సాయంకాలం పునర్ నిర్ణయం జరిగింది, అనంతరం రోడ్డు మార్గాన్ని కూడా పూర్తి చేస్తామని సర్పంచ్ స్థానిక ప్రజలకు తెలపడంతో వాళ్లు ఆయన ఒక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమస్యలను అధికారులకు నాయకులకు తెలియజేయడం లో సూర్య దినపత్రిక ముందంజలో ఉండడం చాలా గొప్ప విషయమని సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. ఇప్పటికే చాలావరకు దెబ్బతిన్నటు వంటి రోడ్లను మరమ్మతులు చేస్తామని, కొన్ని రోడ్లు కొత్తవి వేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో పంచాయతీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని వాటి ద్వారానే ప్రస్తుత అభివృద్ధి పనులన్నీ ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నామని ఈసందర్భంగాసూర్య పత్రికకు తెలిపారు. పంచాయతీ లో ఉన్న సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు పోతున్నామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకాలువను పూర్తి చేసి నందుకు స్థానిక ప్రజలుసర్పంచకు,కార్యదర్శికిప్రత్యేకధన్యవాదాలు తెలుపుకున్నారు.

# ఫ్యాన్ దూకుడుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో చతికిల్లపడ్డ కూటమి ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరులో సాయంత్రం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్నటీ రోజున జరిగిన స్థానిక సంస్థల ఉపఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అధికారులను ఉసిగొలిపి పోలీసులను ప్రయోగించి రౌడీలతో బెదిరింపులకు పాల్పడిన వైఎస్ ఆర్సిపి సభ్యులు ఎక్కడే కానీ వెనక్కి తగ్గలేదని రాష్ట్రవ్యాప్తంగా 50 స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఏకంగా 39 స్థానాలు వైఎస్‌ఆర్సిపి కైవసం చేసుకోవడం శుభ పరిణామమని ఎన్నికల్లో దొడ్డిదారిన పదవులను చేజెక్కించుకు నేందుకు కూటమి నేతలు చేసిన అన్ని రకాల ప్రయత్నాలు విఫలమయ్యాయని పది నెలల ప్రభుత్వ పాలనలోనే ఇంతటి వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం భారతదేశంలో ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వమేనని ఇక మీ ఆటలు సాగువు అని చంద్రబాబు నాయుడు పతనం మొదలైందని వారి పైన తీవ్రస్థాయిలో మండిపడ్డ లివైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ, సర్పంచ్ ఆర్ వి రమణ, హరికృష్ణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర, యానాద్ రెడ్డి,వెంకట్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ బండారు మల్లికార్జున, గల్లా శ్రీను,దమ్మురఘు,డీవీరమణ,సిద్దయ్య, దుర్గయ్య, రెడ్డయ్య, కరీముల్లా,సుబ్బా రాయుడు, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హీరో షోరూంను ప్రారంభించిన మంత్రి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం రాయచోటి పట్టణంలోని చిత్తూర్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటుచేసిన హీరో షోరూంను టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో నూతన హీరో షోరూంను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాబోయే రోజులలోఈషోరూందినదినాభివృద్ధి చెందాలనిమంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రికిహీరోషోరూంనిర్వాహకులు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు శ్రీలింగోద్భవ మహాశివదేవునికి విశేషపూజలు

– ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు వెల్లడి



**మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :** వాల్మీకిపురంలో వెలసిన శ్రీకార్య సిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయం పడమర పొలిమేర ధర్మపథం నందు నేడు అనగా (శనివారం) అమావాస్య సందర్భంగా ఉదయము 7.30 గంటల నుండి శ్రీ జగన్మంగళ గోముఖ దేవి సమేతహరిహరబ్రహ్మాత్మక లింగోద్భవ మహాశివ దేవునికి ఏకవార రుద్రాభిషేకం,హరిచందన విభూతి కుంకుమ చూర్ణాభిషేకం,అన్నాభిషేకం,పితృదేవతలప్రీతిగా పితృశాంతి హోమం నిర్వహిం చబడునని, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని అనుగ్రహము పొందగలరని శ్రీషిర్డీ సాయి సాలిగ్రామ తిరునారాయణాధార్మికసేవాట్రస్ట్,ఆలయప్రధానఅర్చకులుసాలిగ్రామశ్రీనివాసాచార్యులు తెలిపారు. మరిన్ని వివరాలకు 6301565571,9985411591 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సిఐ వెంకటేశ్వర్లును కలిసిన జనసేన ఎన్ఆర్ఐ దుర్గం మోహన్,నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు స్థానిక పోలీస్ స్టేషన్లో ఈరోజు సాయంత్రం రైల్వేకోడూరు సిఐ వెంకటేశ్వర్లను మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన పార్టీ ఎన్నారై దుర్గం మోహన్ కలవడం జరిగినది. అంతేకాకుండా ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు జనసేన సీనియర్ నాయకులు ఉత్తరాది శివకుమార్, వరికూటి నాగరాజా, వీర,ముద్దుపోలు రామసుబ్బయ్య, మహేష్ మొదలగువారు పాల్గొనడం జరిగినది.

## పరీక్షా కేంద్ర్రాన్ని పరిశీలించిన ఎస్సై నవీన్ బాబు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో స్థానిక హెచ్ ఎం ఎం హై స్కూల్ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి పరీక్ష కేంద్రాన్ని రైల్వేకోడూరు ఎస్సై నవీన్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు పట్టణంలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్నారని, ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ ఆఫీసర్స్ ఉన్నారని తెలిపారు. అంతేకాకుండాపరీక్షాకేంద్రాలవద్దఎవరైనాఅసాంఘిక కార్యక్రమాలకుపాల్పడితేచట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## కూటమి పాలనలోనూ ప్రజలకు తప్పని విద్యుత్ ఛార్జీల మోత

– స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని సిపిఎం నిరసన




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జగన్ పోయి బాబు వచ్చినా తప్పని విద్యుత్ కష్టాలు తప్ప లేదని,స్మార్ట్ మీటర్లను పెడితే పగలగొడతానని ఎన్నికలకు ముందు మంగళగిరి ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చెప్పారని,గెలిచిన తర్వాత మంగళగిరిలో స్మార్ట్ మీటర్లు బిగిస్తుంటే నిద్ర పోతున్నారా అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ప్రశ్నించారు.సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ట్రూ అప్,సర్దుబాటు,ఇతర శుంకాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లి విద్యుత్ ఈ ఈ కార్యాలయం ముందు నిరసన, ధర్నా జరిగింది.ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలి,సర్దుబాటు చార్జీలను రద్దు చెయ్యాలి,సెకి ఒప్పందాలను రద్దు చెయ్యాలి,స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపి అధికారం లేనప్పుడు వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచితే,టిడిపి అధికారంలోకి వస్తే తగ్గిస్తామని చెప్పిన మాటలకు పొంతన లేకుండా టిడిపి నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. విద్యుత్ వాడిన బిల్లు కన్నా ఇతర చార్జీలే ఎక్కువగా ఉంటున్నాయని విమర్శించారు.వైసీపీ ఐదేళ్ళ పాలనలో రూ.35 వేల కోట్లు విద్యుత్ చార్జీలు పెంచితే,కూటమి ప్రభుత్వ తొమ్మిది నెలల కాలంలోనే రూ. 15 వేల కోట్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని దుయ్యబట్టారు.విద్యుత్ చార్జీలను 9సార్లు వైసిపి ప్రభుత్వం పెంచినందు వలన బాదుడే బాదుడు అనే నినాదంతో టిడిపి ప్రజల్లో ప్రచారం చేసి,టిడిపిని గెలిపిస్తే తగ్గిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని,ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రస్తుతం వేల కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. వెంటనే స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపసంహరించుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సెకితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.హరిశర్మ, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు,రాజబాబు,తదితరులు పాల్గొన్నారు..